క్లుప్తంగా

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఇబ్రహీంపట్నం: జ్ఞానసరస్వతీ ఫౌండేషన్, ఎస్‌పీ స్పోకెన్ ఇంగ్లీషు అకాడమీ ఆధ్వర్యంలో వినోభానగర్‌లోని సాధన కుటీర్‌లో మంచి వక్తగా తీర్చిదిద్దేందుకు ఉచిత శిక్షణను ఇస్తున్నట్లు ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సదా వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28 నుంచి శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆసక్తిగల వారు 96180 10730, 84998 36365 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

బీటీ రోడ్డు ఏర్పాటు హర్షణీయం


పనులను పరిశీలిస్తున్న నాయకులు

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్-మద్దెలకుంట తండా రహదారిని బీటీ రహదారిగా ఏర్పాటు చేయడం పట్ల ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. తమ చిరకాల స్వప్నం నెరవేర్చినందుకు గాను సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ.. రావిచేడ్-మద్దెలకుంట తండా రహదారిని బీటీ రహదారిగా మార్చాలని 2018లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని.. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్సీ సంబధిత శాఖ అధికారులు, మంత్రితో మాట్లాడి రూ.2.20 కోట్లు మంజూరు చేయించారని ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు రంగయ్య, వసంత, నాయకులు రాంచంద్రయ్యగౌడ్, రమేశ్, కృష్ణయ్యయాదవ్, రాములుయాదవ్, రాజు, అంజనేయులు, తిరుపతినాయక్, శ్రీనునాయక్, భాస్కర్‌నాయక్, జౌర్యనాయక్, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

చింతుల్లలో ఇంటింటికీ సీపీఎం

యాచారం: మండల పరిధిలోని చింతుల్ల గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. గ్రామంలో ప్రజల ద్వారా వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సీపీఎం శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద్‌కుమార్, బుగ్గరాములు, వీరయ్య, సామెల్, కుమార్, భూషణ్, భగత్, రూపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అర్జున్‌రావ్ జన్మదిన వేడుకలు


అర్జున్‌రావ్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

ఆమనగల్లు: మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆమనగల్లు బస్టాండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో అర్జున్‌రావ్.. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ విజితారెడ్డి, ఆమనగల్లు వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, ఎంపీటీసీ కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

బీఆర్ఎస్ నేతలకు చైర్‌పర్సన్ సవాల్

తుర్కయంజాల్: మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ పాలకవర్గమేనని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. సోమవారం రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధిపై చర్చకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధం అయితే ఈనెల 26న తుర్కయంజాల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు రావాలని ఆమె సవాల్ విసిరారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయంతోనే అభివృద్ధి పనులను చేపడుతున్నామని రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగానే రూ.92 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బలయ్య, మంగమ్మ, సునీల్, అనురాధ, ఉదయశ్రీ, ధన్‌రాజ్, శివలింగంగౌడ్, నాయకులు ధన్‌రాజ్ గౌడ్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం సర్వసభ్య సమావేశం వాయిదా

ఇబ్రహీంపట్నం: సోమవారం జరగాల్సిన ఇబ్రహీంపట్నం మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. మహేశ్వరం మండలం తుమ్మలూర్‌లో హరితోత్సవ కార్యక్రమానికి సీఎం కేసీఆర్ రావడంతో ఈ సమావేశాన్ని వాయిదా వేశారు. సీఎం సభకు మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. తిరిగి మండల సర్వసభ్య సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని అధికారులు ప్రకటించలేదు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లోని పట్టణాలు, గ్రామాల్లో హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అటవీశాఖ అధికారులు మొక్కల పెంపకాన్ని పెద్దఎత్తున చేపట్టారు.

– సాక్షి, నెట్‌వర్క్


ఇబ్రహీంపట్నం: మొక్క నాటుతున్న చైర్‌పర్సన్ స్రవంతి తదితరులు


యాచారం: తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కకు నీరు పోస్తున్న రెవెన్యూ సిబ్బంది


తుర్కయంజాల్: విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న కౌన్సిలర్ ఉదయశ్రీ


ఆమనగల్లు: మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్


ఇబ్రహీంపట్నం రూరల్: మొక్క నాటుతున్న రాంరెడ్డి, నాయకులు


తలకొండపల్లి: మొక్కలు నాటిన ఎంపీపీ నిర్మల, గిరిజనులు


కడ్తాల్: మొక్కలు నాటుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు

అభివృద్ధిలో భాగస్వాములు కండి

సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి

మంచాల: గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులు రూ.3లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిధుల కొరత కారణంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించలేక పోతున్నామని తెలిపారు. ప్రభుత్వం మేజర్ గ్రామ పంచాయతీని దృష్టిలో ఉంచుకొని అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలన్నారు. వాటర్ ట్యాంకు ముందు నుంచి నూకం యాదయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో


పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి

ఎంపీటీసీ సభ్యుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ఉప సర్పంచ్ జంగయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, వార్డుసభ్యులు స్వప్న, మల్లేష్, వెంకటేశ్, సద్దాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీ పాష, నాయకులు పున్నరాము, చంద్రయ్య, ఏలేష్, రాజు, దర్శన్, ప్రవీణ్, అనిల్, రాజు, అమ్మ, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాల గడువు పొడిగించాలి


నిరసన తెలుపుతున్న ఐక్య వేదిక నేతలు

తహసీల్ కార్యాలయం ఎదుట ప్రజాసంఘాల పోరాట ఐక్య వేదిక ధర్నా

ఇబ్రహీంపట్నం: బీసీ కులవృత్తిదారుల, ఎంబీసీల ఆర్థికసాయం స్కీం దరఖాస్తు గడువును పెంచాలని, రేషన్‌కార్డులు, పెన్షన్లు, ఇంటి స్థలం, డబుల్ బెడ్రూం ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక జిల్లా నాయకుడు, సీపీఎం జిల్లా కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ, ఎంబీసీ కుల వృత్తిదారుల కోసం ప్రవేశ పెట్టిన రూ.లక్ష సాయం పథకం దరఖాస్తు గడువు మంగళవారంతో ముగుస్తుందని. ఈ గడువును పొడగించడంతో పాటు బీసీలందరికీ ఈ స్కీం వర్తించేవిధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామేల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి స్వప్న, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయ, టీఎంకేఎంకేఎస్ జిల్లా అధ్యక్షుడు శంకర్, వృత్తిదారుల సంఘం నాయకుడు వెంకటేశ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విగ్నేష్, ఆయా సంఘాల నాయకులు ఎల్లేష్, వీరేశం, దశరథ, బాలరాజు, లక్ష్మమ్మ, రాజు, రాణి, ఎల్లమ్మ, నాగమణి పాల్గొన్నారు.

‘ఉపాధి’ సమస్యలు పరిష్కరించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య

యాచారం: ఉపాధి కూలీలకు 8 వారాలుగా బకాయిలు అందడం లేదని వెంటనే మంజూరు చేయాలని.. లేని పక్షంలో ఎంపీడీఓ కార్యాలయం ముట్టడిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నందివనపర్తి గ్రామంలో పర్యటించిన ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఉపాధి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘం నేతలు జంగయ్య పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఇబ్రహీంపట్నం రూరల్: ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య పేర్కొన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని పోలకంపల్లి గ్రామంలో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యాదయ్య, సీపీఐ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లిముద్దీన్ పాల్గొన్నారు.


యాచారం: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న అంజయ్య

దాతృత్వం చాటుకున్న ఉప్పల ట్రస్టు

తండ్రిని కోల్పోయిన చిన్నారులను చదివిస్తామని హామీ

తలకొండపల్లి: తండ్రి కోల్పోయిన చిన్నారులకు ఉప్పల ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్ చేయూత నందిస్తున్నాడు. మండల పరిధిలోని మాదాయిపల్లికి చెందిన భూషమోని శ్రీనివాసులు, మాధవి దంపతులకు ఇద్దరు పిల్లలు. పెద్ద కూతురు శ్రీవర్ధిని 3వ తరగతి, చిన్నకూతురు కావ్య 1వ తరగతి చదువుతున్నారు. శ్రీనివాసులు ఇటీవల మృతిచెందాడు. దీంతో పిల్లల పోషణ బరువై ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. స్థానిక నాయకుడు, ఎంపీటీసీ అంబాజీ సహకారంతో మాధవి జెడ్పీటీసీని కలుసుకొని తమ పిల్లలను చదివించాలని కోరింది. స్పందించిన జెడ్పీటీసీ ట్రస్టు ద్వారా పిల్లలిద్దరిని చదివిస్తానని.. 10వ తరగతి వరకు ఖర్చులను తానే భరిస్తానని భరోసా పలికారు. వెల్జాల్ విజేత స్కూల్ యజమాన్యంతో మాట్లాడి పిల్లలిద్దరినీ సోమవారం స్కూల్‌లో చేర్పించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యకు సహాయం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు గోపాల్‌నాయక్, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్, అంజనేయులుగౌడ్, శృతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారులతో జెడ్పీటీసీ వెంకటేశ్ తదితరులు

నేడు నోములకు ఎమ్మెల్యే రాక

మంచాల: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని నోములలో మంగళవారం నిర్వహించనున్న విద్యా దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఇన్‌చార్జి ఎంఈఓ వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు మనఊరు–మనబడి కార్యక్రమం ఉంటుందని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేడు పంచాయతీ భవనం ప్రారంభోత్సవం

ఇబ్రహీంపట్నం రూరల్: కప్పపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం ప్రారంభించనున్నట్లు సర్పంచ్ సామల హంసమ్మ, ఎంపీటీసీ భరత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభిస్తామన్నారు.

విద్యుత్ స్తంభం ఎక్కి వ్యక్తి హల్‌చల్

ఇబ్రహీంపట్నం రూరల్: తాగిన మైకంలో విద్యుత్ స్తంభం ఎక్కి ఓ వ్యక్తి హల్‌చల్ సృష్టించిన సంఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిబట్ల ఎస్‌ఐ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌కు చెందిన ఆర్.నాగరాజు సోమవారం రాత్రి తాగిన మైకంలో పీఎస్ ఎదుట ఉన్న హెచ్‌టీ విద్యుత్ స్తంభం ఎక్కాడు. పోలీస్‌స్టేషన్‌లో తనపేరుమీద ఉన్న కేసులు కొట్టివేయాలని లేకుంటే ఆత్మహత్య చేసుకుంటానని భీష్మించుకుని కూర్చున్నాడు. పోలీసులు గమనించి వెంటనే స్తంభానికి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారు. కొంగరకలాన్‌కు చెందిన రవీందర్ వచ్చి నచ్చజెప్పి నాగరాజును కిందకు దింపాడు. విద్యుత్ అంతరాయం కల్పించి ప్రజలకు ఇబ్బంది కల్పించినందుకు నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్

తుర్కయంజాల్: పేదల కోసం భూ పోరాటాలు చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు, అధికారుల తీరును నిరసిస్తూ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో తుర్కయంజాల్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద సాగర్ రహదారిపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్‌లోని ప్రభుత్వ సర్వే నంబర్ 71లో గుడిసెలను వేసుకుని ఉంటున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్‌తో పాటు మరో 10 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కారత్, ఆశీర్వాదం, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కుంచెం వెంకటకృష్ణ, మహిళా సంఘం నాయకురాలు శారద, నాయకులు సత్యనారయణ, యాదగిరి, మధు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

తహసీల్దార్ కార్యాలయం ఎదుట..

మంచాల: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంచాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఈ మేరకు ధర్నా చేపట్టారు. ఇళ్లులేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్యాంసుందర్, ప్రజా సంఘాల నాయకులు రాజు, జంగయ్య, గోపాల్, రాములు, సర్పంచ్ మమత తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సమస్యలు పరిష్కరించండి

సీఎం కేసీఆర్‌కు జర్నలిస్టుల వినతి

హయత్‌నగర్: జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతాకుమారిని ఆదేశించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మునుగనూరులో 85 మంది జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చింది. దీనిపై కొంత కాలంగా వివాదం కొనసాగుతుంది. ఈ సమస్యను జర్నలిస్టు నాయకులు జిల్లా మంత్రి సబితారెడ్డి నేతృత్వంలో సోమవారం తుమ్మలూరుకు వచ్చిన సీఎం కేసీఆర్‌ను కలిసి వివరించారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని సీఎస్ శాంతాకుమారి, మంత్రి సబితారెడ్డిని సీఎం ఆదేశించినట్లు జర్నలిస్ట్ నాయకులు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో జర్నలిస్ట్ నాయకులు సుభాష్, సత్యనారాయణ, ప్రవీణ్‌కుమార్ చండీశ్వర్ తదితరులు ఉన్నారు.

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ


ఇబ్రహీంపట్నం: పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌరస్తా వద్ద టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, ఎంపీటీసీ రాములు, నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు బీక్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు పీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని అన్నారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు ఆసిఫ్అలీ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, టీపీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి అజీం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ..

ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఇబ్రహీంపట్నం సమీపంలోని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అంధుల ఆశ్రమంలో, మాతాపితరుల సేవా సదనంలో ఆ పార్టీ నాయకుడు సుబ్బూరి పాండు ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోని, యాదయ్య, శ్యామ్, రాజు, సాయితేజ, జాంగీర్, కిరణ్, సోహెల్, భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆమనగల్లు: రాహుల్ గాంధీ చిత్రపటానికి కేక్ తినిపిస్తున్న మల్లురవి

సేద తీరేదెలా?

- మున్సిపాలిటీలో మచ్చుకైనా కనిపించని పార్కులు
- నిబంధనలు బేఖాతరు చేస్తున్న వెంచర్ల నిర్వాహకులు
- పార్కులు ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు



ఇబ్రహీంపట్నం: హైదరాబాద్ నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ప్రజలు సేద తీరేందుకు పార్కులు మచ్చుకైనా కనిపించవు. మారుతున్న జీవనశైలితో ప్రతి ఒక్కరూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోల్పోయి తీవ్ర ఒత్తిడికి లోనౌతున్నారు. ఈ నేపథ్యంలో వారు సేద తీరేందుకు విశాలమైన పార్కులు అవసరం. పిల్లలతో కలిసి కుటుంబసభ్యులు, పెద్దలు ఆహ్లాదకరంగా, ఉల్లాసంగా గడిపేందుకు ఒక్క పార్కు కూడా లేకపోవడం శోచనీయం. గ్రామ పంచాయతీగా ఉన్న ఇబ్రహీంపట్నం 2013 మార్చి నుంచి నగర పంచాయతీగా 2018లో పురపాలక సంఘంగా అప్‌గ్రేడ్ అయింది. మున్సిపల్ పరిధిలో సుమారు 50వేల వరకు జనాభా ఉంటుంది. మున్సిపాలిటీ పరిధి, శివారులో అనేక విద్యాసంస్థలు ఉండటంతో ప్రైవేట్ హాస్టళ్లలో వేలాదిమంది విద్యార్థులుండగా నిత్యం వివిధ పనులపై కార్యాలయాలకు, కోర్టులకు, వివిధ సంస్థలకు, షాపింగ్‌లకు వచ్చివెళ్లేవారి సంఖ్య కూడా వేలల్లో ఉంటుంది. ఇంతటి రద్దీగా ఉండే మున్సిపల్ పరిధిలో ప్రజలు సేద తీరేందుకు, విద్యార్థులు ఆహ్లాదంగా గడిపేందుకు ఒక్క పార్కు కూడా కనిపించదు.

యంత్రాంగానికి కొరవడిన క్లారిటీ..

గ్రామ పంచాయతీ నుంచి అప్‌గ్రేడ్ అయిన అనంతరం అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలకు నిరాశే మిగిలింది. గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు పార్కు స్థలాలు ముందుగా చూపెట్టి ఆ తదుపరి రియల్టర్లు.. అధికారులు, పాలకపక్షాలతో కుమ్మక్కై ఆయా పార్కు స్థలాలను విక్రయించుకున్నారు. కనీసం మున్సిపాలిటీగా మారిన అనంతరం అయినా ఈ తతంగానికి తెరపడుతుందని అంతా భావించారు. కొత్త వెంచర్లల్లో వదిలిన స్థలాల్లో పార్కుల అభివృద్ధిని మున్సిపాలిటీ చేపడుతుందనుకున్నారు. ఇప్పుడు కూడా అందుకు భిన్నంగానే పరిస్థితులు నెలకొన్నాయి. మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ అప్రూవల్ లేఅవుట్లు ఉన్నప్పటికీ పార్కుల ఏర్పాటు విషయంలో అధికార యంత్రాంగానికే క్లారిటీ లేదంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక డాగ్ బంగ్లా ప్రధాన చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహాన్ని నెలకొల్పి.. జంక్షన్ ఇంప్రూమెంట్ పార్కును ఏర్పాటు చేసినా ఇది ప్రజలు సేద తీరేందుకు ఉపయుక్తంగా లేదు. ఇబ్రహీంపట్నం చిన్నచెరువు వద్ద వాకింగ్ ట్రాక్, పార్కు నిర్మాణాన్ని అధికారులు చేపట్టారు. గతేడాది భారీ వర్షాలు కురువడంతో నిర్మాణ దశలోనే వాకింగ్ ట్రాక్ నీటమునిగింది. దీంతో వాకర్స్‌కు ఇబ్బందిగా మారింది.

స్పందించని కమిషనర్..

మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఏమైనా ఉన్నతాధికారులకు పంపారా అని ‘సాక్షి’ ప్రశ్నించగా మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ స్పందించలేదు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బిజీగా ఉన్నామని సమాధానం చెప్పారు తప్ప పార్కుల ఏర్పాటు అంశంపై నోరుమెదపలేదు. సమాధానం దాటవేశారు.


ప్రభుత్వానిదే బాధ్యత



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు స్థానికంగా పార్కులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రజలు సేద తీరేందుకు వీలుగా పార్కులను నిర్మించాలి. మున్సిపల్ అధికారులు ప్రతి కాలనీలో పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని పర్యవేక్షించాలి.

– రవి, జూనియర్ న్యాయవాదుల సమాఖ్య అధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం

పార్కులు ఏర్పాటు చేయాలి



పార్కులు మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి ఎంతో తోడ్పడుతాయి. పార్కుల్లోని చెట్ల నుంచి మంచి ఆక్సిజన్ లభిస్తుంది. మున్సిపాలిటీల పరిధిలో పార్కులకు స్థలం కేటాయించడంతో పాటు వాటిలో పెద్దఎత్తున మొక్కలు నాటాలి. వివిధ పనుల నిమిత్తం ఇబ్రహీంపట్నంకు వచ్చేవారు రోడ్లపక్కన, చెట్ల నీడలో ఉంటున్నారు.. పార్కు నిర్మాణాలపై శ్రద్ధ పెట్టాలి.

– గాలయ్య, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఇబ్రహీంపట్నం